AP 4PG 10 - 2- 2026 TUESDAY qxp_Layout 1 10-02-2026 09:18 AM Page 2



## హౌసింగ్ లే అవుట్స్ ను పరిశీలించిన అధికారులు



యాడికి, ఫిబ్రవరి 9 (అనంత ప్రభ)

యాడికి మండలంలో హౌసింగ్ గుంతకల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. వాసుదేవరెడ్డి సోమవారం యాడికి మండలంలోని హౌసింగ్ కార్యాలయాన్ని, హౌసింగ్ లేఔట్స్‌ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని, బేస్మెంట్ స్థాయిలో నిలిచిపోయిన గృహ నిర్మాణాలను 2026 మార్చి 31వ తేదీలోపు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. లబ్ధిదారులకు త్వరితగతిన ఇళ్లు అందేలా పనులను వేగవంతం చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీలో అసిస్టెంట్ ఇంజనీర్ (హౌసింగ్) లోకేష్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రఫి పాల్గొన్నారు

## శ్రీ భోగలింగేశ్వర స్వామి కళ్యాణానికి ఏర్పాట్లు



యాడికి, ఫిబ్రవరి 9 ( అనంత ప్రభ)

తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి. ప్రభాకర్ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు యాడికి మండల కేంద్రంలోని పార్వతి సమేత భోగలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఈ సంవత్సరం శివరాత్రి కళ్యాణం గత సంవత్సరాలకంటే అంగరంగ వైభవంగా నిర్వహించాలని నిర్ణయించారు. మున్సిపల్ చైర్మన్ జె.సి. ప్రభాకర్ రెడ్డి సూచనలతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులను కలిసి కళ్యాణ ఏర్పాట్లపై వివరాలు సేకరించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పండుగను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది, ఆలయ పూజారి దినేష్, టౌన్ అధ్యక్షుడు వెలిగండ్ల ఆదినారాయణ, రహంతుల్లా, హాజీ, సుభాన్, చంద్ర తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ భోగలింగేశ్వరస్వామి ఆలయ అక్రమ కట్టడాల తొలగింపు ప్రారంభం



యాడికి, ఫిబ్రవరి 9 (అనంత ప్రభ)

తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి.ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు యాడికి మండల కేంద్రంలోని శ్రీ భోగలింగేశ్వరస్వామి దేవస్థానం పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా ఏర్పడిన అక్రమ కట్టడాల తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ తొలగింపు చర్యలపై తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం పరిశీలన నిర్వహించారు. దేవస్థాన ఆస్తుల పరిరక్షణకు రెవిన్యూ మరియు దేవాదాయ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఆలయ భూములను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఆలయ అభివృద్ధికి ఈ భూములను వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## అనుబంధ కమిటీలు నియామకంలో భాగంగా సమావేశం



మడకశిర, ఫిబ్రవరి 9 (అనంత ప్రభ)

మన ప్రియతమ నేత జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు , సమన్వయకర్త ఈరలక్కప్ప నాయకత్వంలో మరియు రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ అయిన వజ్ర భాస్కర్ రెడ్డి గారు, పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి గారు అలాగే కొత్తగా నియమించబడిన మడకశిర పరిశీలకులు మన రవిశేఖర్ రెడ్డి అన్న గారి ఆధ్వర్యంలో అనుబంధ కమిటీలు నియామకంలో భాగంగా ఈరోజు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా 10,11,12,13 వార్డుల నాయకులు మరియు కార్యకర్తలకు వార్డు కమిటీల యొక్క ప్రాధాన్యతను వివరించి త్వరతి గతిన కమిటీ నియామకాలు పూర్తి చేయాలని రవి శేఖర్ రెడ్డి గారు సూచించడం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది అశ్వాత్త నారాయణ గారు, మాజీ చైర్మెన్ జయరాజు, మాజీ వైస్ చైర్మన్ రామ చంద్రారెడ్డి గారు, సీనియర్ నాయకులు రాజేష్ గారు, నాగరాజు గారు, కౌన్సిలర్లు ఆన్సర్ ఖాన్, అంజన్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు మధు, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఫకృద్దిన్, వార్డు అధ్యక్షులు సుధీర్,వెంకటేశులు, అంజలి, రమేష్,గోపాల్,సనాఉల్లా, నవీన్, రాజకుమార్,రఘు నందన్, శబరి ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## బాల్య వివాహాలను అరికడదాం..!. సిడిపిఓ శ్రీదేవి



కూడేరు, ఫిబ్రవరి 9 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో ఉన్నటువంటి అన్నదాన సత్రం నందు సోమవారం రోజున ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి, మండల సూపర్వైజర్ సురేఖ అంగన్వాడి కార్యకర్తలతో కలిసి బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి మాట్లాడుతూ చిన్న వయసులోని పెళ్లి చేసుకోవడం ద్వారా అనర్థాలకు దారితీస్తుందని పిల్లలకు వారి యొక్క తల్లిదండ్రులకు పూర్తిగా అర్థమయ్యే విధంగా చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం ద్వారా ఎలాంటి సమస్యలు ఎదురవుతాయి వాటిని గురించి క్షుణ్ణంగా వివరించాలని చిన్నపిల్ల భవిష్యత్తు లక్ష్యంగా అంగన్వాడి కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా బాల్య వివాహాలు అరికట్టేందుకు సమిష్టిక కృషి చేయాలని ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీస్ మండల సూపర్ వైజర్ సురేఖ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ భోగలింగేశ్వర స్వామి ఆలయ పరిధిలోని అక్రమ కట్టడాలు తొలగింపు ప్రారంభం





తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి.ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు యాడికి మండల కేంద్రంలోని శ్రీ భోగలింగేశ్వరస్వామి దేవ-స్థానం పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా ఏర్పడిన అక్రమ కట్టడాల తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ తొలగింపు చర్యలపై తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం పరిశీలన నిర్వహించారు. దేవ-స్థాన ఆస్తుల పరిరక్షణకు రెవిన్యూ మరియు దేవాదాయ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఆలయ భూములను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఆలయ అభివృద్ధికి ఈ భూములను వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## గుడిబండ మండలంలోని 3 పంచాయితీల్లో రచ్చబండ కార్యక్రమం



మడకశిర, ఫిబ్రవరి 9 (అనంత ప్రభ)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత , మన ప్రియ-ంతమ నాయకుడు , మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు , సత్యసాయి జిల్లా అధ్యక్షులు శ్రీ మతి ఉషాశ్రీ చరణ్ , హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు శ్రీ రమేష్ రెడ్డి , ఆర్గనైజింగ్ ఆక్టివిటీ రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి మడకశిర నియోజకవర్గ పరిశీలకులు నిట్టూరు రఘునాథ్ రెడ్డి , మరియు మడకశిర నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త శ్రీ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో మండల పార్టీ అబ్జర్వర్లు మాజీ మ్మెల్యే శ్రీ వైటి ప్రభాకర్ రెడ్డి , బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ హలుకూరు కాంతరాజు , జిల్లా బీసీ విభాగం ఉపాధ్యక్షులు శ్రీ మహేంద్ర గార్ల పర్యవేక్షణలో రేపు అనగా 10/02/2026 వ తేదీన గుడిబండ మండలంలోని 3 పంచాయితీల్లో రచ్చబండ కార్యక్రమం మరియు పార్టీ అనుబంధ విభాగాల కమిటీల నియామకం చేయుటకు కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది .

1.శంకరగల్లు పంచాయితీ ఉదయం 10:30 గంటలకు .
2.రాళ్ళపల్లి పంచాయితీ మద్యాహ్నం 1 గంటలకు .
3.జంబులబండ పంచాయితీ మద్యాహ్నం 3 గంటలకు .

కావున పై పేర్కొన్న పంచాయితీ పరిధిలోని సర్పంచులు , ఎంపీటీసీలు , వార్డ్ మెంబర్లు ,3 పంచాయితీ పార్టీ కన్వీనర్లు , అనుబంధ విభాగాల పంచాయితీ అధ్యక్షులు , మాజీ డీలర్లు , మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు , పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు , 3 పంచాయితీలకు సంబంధించిన పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు మరియు మండలం లోని ముఖ్యమైన నాయకులు , జేపీటీసీ, సర్పంచులు , ఎంపీపీలు , వైస్ ఎంపీపీలు అందరూ పాల్గొని రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకొంటున్నాను .

## ఆదోనిలో బీజేపీ కిసాన్ మోర్చా మండల కమిటీ ఏర్పాటు
## మండల అధ్యక్షుడిగా తెలుగు నరసింహులు ఎన్నిక



ఆదోని, ఫిబ్రవరి 9 (అనంత ప్రభ)


ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి ఆదేశాల మేరకు ఆదోని మండలంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో భాగంగా తెలుగు నరసింహులను కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా ఎంపిక చేశారు.

ఈ సందర్భంగా ఆదోని బీజేపీ మండల అధ్యక్షుడు బి. ఉషారాజ బీజేపీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామ-స్థాయిలో ప్రజలకు చేరవేయాలని తెలిపారు.

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, పంట బీమా పథకం, సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. రైతుల సమస్యల పరిష్కారానికి నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు కృషి చేయాలని, రైతుల హక్కులు, సంక్షేమం కోసం అంకితభావంతో పని చేయాలని సూచించారు. మండలంలో రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కేంద్ర ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని, ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని ఉషారాజ తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా నాయకుడు నవీన్ సింగ్, మండల ఉపాధ్యక్షుడు నాగప్ప, మండల కార్యదర్శి జీకే ఆంజనేయులు, రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజేష్, సీనియర్ నాయకుడు రాజబాబు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక పురపాలక కమిషనర్‌గా సిఎండి నయీం అహ్మద్ బాధ్యతల స్వీకారం



ఆదోని, ఫిబ్రవరి 9 (అనంత ప్రభ)

స్థానిక పురపాలక కమిషనర్‌గా సిఎండి నయీం అహ్మద్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన కృష్ణ గారు కొన్ని రాజకీయ కారణాల నేపథ్యంలో ఆకస్మికంగా బదిలీ కావడంతో, ముందస్తు ప్రణాళికలో భాగంగా గుంతకల్లు పురపాలక సంఘ కమిషనర్‌గా సేవలందించిన నయీం అహ్మద్‌ను ఈ పదవికి నియమిస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం కమిషనర్ నయీం అహ్మద్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదు-పాయాల కల్పన, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ ఆదేశాలను కట్టుదిట్టంగా అమలు చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ నాసిర్ హుస్సేన్, మున్సిపల్ ఇంజనీర్ సత్యనారాయణ, డీఈలు రాజశేఖర్ రెడ్డి, రామ్మూర్తి తదితరులు నూతన కమిషనర్‌కు అభినందనలు తెలియజేస్తూ పరిచయం చేసుకున్నారు. పురపాలక శాఖ సిబ్బంది కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## కుడేరు మండలంలో వ్యవసాయ సమీక్షా సమావేశం



కూడేరు, ఫిబ్రవరి 9 (అనంత ప్రభ)

కుడేరు మండల వ్యవసాయ అధికారి కుడేరు ఆధ్వర్యంలో మండలంలోని రైతు సేవా కేంద్రాల ఇన్‌చార్జీలతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఈ--పంట రైతుల నమోదు, మొబైల్ యాప్ నమోదు వంటి అంశాలపై చర్చించి, రైతులందరి వివరాలు తప్పులేకుండా నమోదు చేయాలని సూచించారు.

అలాగే కిసాన్ డ్రోన్‌ల ఉబెరైజేషన్ ద్వారా రైతులకు ఆధునిక సేవలు అందించడంతో పాటు, క్రాప్ కట్టింగ్ ఎక్స్‌పెరిమెంట్‌లను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమయపాలనతో నిర్వహించాలని ఎంఏఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 12న శ్రీ శ్రీ సంగమేశ్వర స్వామి హుండీ లెక్కింపు



కూడేరు, ఫిబ్రవరి 9 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర స్వామి వారికీ భక్తులు శ్రీవారి హుండీల యందు సమర్పించిన కానుకలు, ముడుపులను ఈ నెల 12-02-2026 వ తేదీ ఉదయం 11-00 గంటలకు దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో హుండీ లెక్కింపు చేయడానికి నిర్ణయించడం జరిగింది. హిందూ దేవాదాయ ధర్మదాయ సాంప్రదాయ ప్రకారం హుండీ లెక్కింపులో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులైన తెల్లపంచే, కండువా మాత్రమే ధరించి హాజరు కావాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు తెలియజేశారు

## కారు ప్రమాదంలో గాయపడిన సంగప్ప ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి



కూడేరు, ఫిబ్రవరి 9 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని ముద్దులాపురం గ్రామం వైస్ ఎంపీపీ సుబ్బమ్మ అల్లుడు ఇటీవల కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సంగప్ప అనంతపురంలోని ..సన్ రే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంగప్ప ను సోమవారం రోజున మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి వరమర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి ఆయన వెంట జిల్లా వైసిపి ప్రతినిధి వీరన్న, వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, ముద్దలాపురం సర్పంచ్ ధనుంజయ , సంగప్ప తదితరులు ఉన్నారు

## ఉద్యోగ నియామక ప్రక్రియలో దళారులను నమ్మి మోసపోకండి.
## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ. భీమారావు




అనంత, ఫిబ్రవరి 9 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ లో జరుగుతున్నటువంటి ఉద్యోగ నియామకాల ప్రక్రియ ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవా అధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు వారు నిర్దేశించిన నియమాల మేరకు ఎటువంటి బయట వ్యక్తుల ప్రమేయం గాని ఒత్తిడి గాని లేనివిధంగా అర్హత ఆధారంగానూ , మరియు అనుభవం పరిగణనలోకి తీసుకొని మాత్రమే నియామకాలు జరుగుతాయని జిల్లా జడ్జి ఈ భీమారావు తెలిపారు. గత కొన్ని రోజులుగా ఇతర జిల్లాలలో జరుగుతున్నటువంటి మోసపూరితమైనటువంటి చర్యలను గమనించి ఎవరే గాని దళారులను గాని ఇంకొకరిని గానీ నమ్మి ఉద్యోగాలు ఇప్పిస్తారని మోసపోకండి. ఈ ప్రక్రియ పారదర్శకంగానూ గౌరవ హైకోర్టు వారి ఆదేశాలకు అనుగుణంగానే జరుగుతాయని తెలియజేయడం జరుగుతుంది.